తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
14 నవంబర్ 2026
Follow :

కలెక్టరేట్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

• బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం కృషి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి): బాలల హక్కులను పరిరక్షిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. శుక్రవారం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి చిన్నారికి జీవించే, విద్య పొందే, ఆరోగ్యంగా ఉండే, రక్షణ పొందే హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. బాలల హక్కులకు భంగం కలిగితే పోలీసు, వైద్య, విద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ శాఖలు అండగా నిలుస్తాయని భరోసా ఇచ్చారు. ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. తల్లిదండ్రులకు దూరమైన పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా తిరిగి కుటుంబాలకు చేరువ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



పిల్లల అభిరుచులు, ఆశయాలను ప్రోత్సహిస్తూ వారికి మెరుగైన విద్య, వసతులు, పౌష్టికాహారం అందించాలని అధికారులకు సూచించారు. బాలల ఆత్మవిశ్వాసం, మానసిక స్థైర్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు బాలల సంరక్షణ సంస్థల్లో చిత్రలేఖనం, సంప్రదాయ దుస్తుల ప్రదర్శన, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. సీసీఐ విద్యార్థులు ఆలపించిన జాతీయ, రాష్ట్ర గీతాలు, ప్రదర్శించిన నృత్యం ఆకట్టుకున్నాయి. అనంతరం కలెక్టర్ చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, రెడ్‌క్రాస్ చైర్మన్ కె.ఎస్. రవికుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.



ఈ నెల 16న బాలల ప్రజావాణి కార్యక్రమం

నారాయణపేట నవంబర్ 13(జనంసాక్షి): నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 16వ తేదీ బాలల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి ఎల్. రాజేందర్ గౌడ్ , ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ సర్వే) ఒక ప్రకటనలో తెలిపారు.బాలల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించేందు కు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో బాలలకు సంబంధించిన విద్య, ఆరోగ్యం, పోషకా హారం, సంరక్షణ, భద్రత, బాలల హక్కులు, బాలల అభివృద్ధి తదితర అంశాల పై వచ్చే సమస్యలను స్వీక రించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.బాలల సమస్య లను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, బాలల సంక్షేమం కోసం పనిచేస్తున్న స్వచ్ఛం ద సంస్థల ప్రతినిధులు తమ సమస్యలు, సూచన లతో కార్యక్రమంలో పాల్గొ నాలని కోరారు.బాలల సంక్షేమానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ సహకరించా లని జిల్లా సంక్షేమ అధికారి విజ్ఞప్తి చేశారు.

16న పిల్లల కోసం ప్రత్యేక ప్రజావాణి

గద్వాల నడిగడ్డ, నవంబర్ 13 (జనంసాక్షి): బాలల వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 16న గద్వాల ఐడీఓసీ సమావేశ మందిరంలో సాధారణ ప్రజావాణితో పాటు పిల్లల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.



శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయం వెల్లడించారు. బాలలు తమకు ఎదురవుతున్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చని తెలిపారు. బాలల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులు స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. బాలలు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

2027 - 28 నుంచి టెన్ ప్లస్ టూ (10+2)



• గ్రామీణ విద్యార్థులకు తీరనున్న ఇంటర్ కష్టాలు
• ఉన్నత పాఠశాలలో ఇంటర్ విద్యపై సర్వత్రా ఆసక్తి
• వసతుల కల్పనపై తల్లిదండ్రుల ఆశలు

జడ్చర్ల, నవంబర్ 13 (జనంసాక్షి): రాష్ట్ర విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే 2027-28 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నూతన 10+2 విద్యా విధానంపై జడ్చర్ల మండల వ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతోంది. పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను చేరువ చేయాలన్న సీఎం ఆలోచనతో మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 12వ తరగతి వరకు అప్‌గ్రేడ్ కానున్నాయి. పదో తరగతి తర్వాత రవాణా ఇబ్బందులు, ప్రైవేట్ కళాశాలల ఫీజుల భారంతో గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా బాలికలు, పేద విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లోనే ఇంటర్ విద్యను అందుబాటులోకి తేవడం వల్ల డ్రా పౌట్లను గణనీయంగా నివారించవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. అయితే, అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, లెక్చరర్ల నియామకంపై ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఫీజుల భారం తగ్గుతుంది...



ప్రైవేట్ కళాశాలల ఫీజులు మా లాంటి మధ్యతరగతి కుటుంబాలకు పెను భారంగా మారాయి. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఇంటర్ విద్య అందిస్తే పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము.

- ఎం. నాగరాజు, విద్యార్థి తండ్రి, జడ్చర్ల.



ఆడపిల్లల చదువుకు భరోసా...

పదో తరగతి తర్వాత పట్టణానికి బస్సుల్లో వెళ్లే ఇబ్బందులతో చాలా మంది ఆడపిల్లల చదువు ఆగి పోతోంది. గ్రామ పాఠశాలలోనే ఇంటర్ (10+2) పెడితే అమ్మాయి లను ఉన్నత చదువులు చదివించు కునే ధైర్యం కలుగుతుంది.

- బి.హంసమ్మ, విద్యార్థిని తల్లి, రంగారెడ్డి గూడ.

వసతుల కల్పన ముఖ్యం...



తరగతులు అప్‌గ్రేడ్ చేయడంతో పాటు సరిపడా సైన్స్ ల్యాబ్‌లు, అనుభవజ్ఞులైన లెక్చరర్లను నియమిం చాలి. 2027-28 విద్యా సంవత్సరం నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తేనే విద్యార్థులకు పూర్తి న్యాయం జరుగుతుంది.

- బి.నర్సింహులు, విద్యార్థి తండ్రి, బాదేపల్లి.

తృటిలో తప్పిన ప్రాణాపాయం.. విరిగిపడిన విద్యుత్ స్తంభాలు!

- నాసిరకం స్తంభాలే ప్రమాదానికి కారణమా?
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం


వనపర్తి, నవంబర్ 13 (జనంసాక్షి):
పట్టణంలోని 6వ వార్డు తిరుమల కాలనీలో విద్యుత్ స్తంభాలు అకస్మాత్తుగా విరిగిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇంటి ముందు ఉన్న వ్యక్తి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోగా, అక్కడ పార్క్ చేసిన ద్విచక్ర వాహనం ధ్వంసమైంది. ఈ ఘటనతో కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



నాసిరకం డస్టుతో తయారు చేసిన నాణ్యతలేని విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా స్తంభాలు ఏర్పాటు చేసిన బాధ్యులపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదంలో ధ్వంసమైన బైకుకు బాధితుడికి తగిన నష్టపరిహారం చెల్లించాలని, కాలనీలోని మిగిలిన విద్యుత్ స్తంభాలన్నింటినీ తక్షణమే తనిఖీ చేయాలని కోరుతున్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెరమెట్ కంపెనీ సహకారం మరువరానిది

- సర్పంచ్ అయ్యగారి యాదగిరి



శివ్వంపేట, నవంబర్ 13 (జనంసాక్షి): తెరమెట్ పరిశ్రమ యజమాన్యం సహకారం మరువరానిదని సర్పంచ్ అయ్యగారి యాదగిరి పేర్కొన్నారు. శివ్వంపేట మండలం శబాష్ పల్లి గ్రామ శివారులో ఉన్న తెరమెట్ కాపర్ పరిశ్రమ యజమాన్యం శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయానికి కంపెనీ సిఎస్ఆర్ నిధుల నుంచి లక్షన్నర రూపాయలు వెచ్చించి, కంప్యూటర్ సిస్టం, నీటిశుద్ధి యంత్రం, ఒక కలర్ ఎల్ఈడీ టీవీ, అలాగే మౌత్ పీస్, సౌండ్ బాక్స్ ను బహుకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ శభాష్ పల్లి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న తెరమిట్ పరిశ్రమ యజమాన్యం దేవేందర్ సురానో, పరిశ్రమ ఇన్చార్జ్, రాకేష్ అగర్వాల్, పరిశ్రమ జీఎం వీరభద్రరావులకు ఆయన గ్రామస్తుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అయ్యగారి ప్రశాంత్, పంచాయతీ పాలకమండలి సభ్యులు గ్రామస్తులు ఉన్నారు.

సంఘము అధ్యక్షుడిగా నియామకం



పాపన్నపేట, నవంబర్ 13 (జనంసాక్షి) :
మెదక్ జిల్లా దూదేకుల సంఘం అధ్యక్షుడిగా పాపన్నపేటకు చెందిన దూదేకుల సద్దాంహుస్సేన్ ను నియమించారు. దూదేకుల నూర్ బాషా సంఘం జాతీయ అధ్యక్షుడు షేక్ సత్తార్ సాహెబ్ ఈ నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



పాపన్నపేట, నవంబర్ 13 (జనంసాక్షి):
మద్యానికి బానిసైన ఓ వ్యక్తి క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకున్న ఘటన కొంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బాలనింగని సాయిలు (37) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మద్యపానం విషయంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి.

ఈ నెల 10న భార్య మమత పుట్టింటికి వెళ్లగా, మద్యం మానుకోవాలని ఫోన్‌లో చెప్పడంతో కోపానికి గురైన సాయిలు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం భార్య ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో స్థానికులు వెళ్లి చూడగా మృతిచెంది కనిపించాడు. భార్య ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలి



నిజాంపేట్, నవంబర్ 13 (జనంసాక్షి): ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని డీఎల్‌పీఓ సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నిజాంపేట్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి ఆయన మార్కౌట్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షపు నీటిని వృథా కాకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకింపజేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. వేసవిలో తాగునీరు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి కుటుంబం బాధ్యతగా గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా ఏర్పాటు చేయా లన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడతామని వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవయ్య, ఏపీడీ విజయలక్ష్మి, ఏపీవో అమృత, ఉపసర్పంచ్ మోహన్, కార్యదర్శి పోమ్య నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఉమ్మడి మెదక్ జిల్లా శాసనమండలి సభ్యుడు డాక్టర్ వి.యాదవరెడ్డి



జగదేవ్‌పూర్, నవంబర్ 13 (జనంసాక్షి): ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా శాసనమండలి సభ్యుడు డాక్టర్ వి యాదవరెడ్డి సూచించారు. శుక్రవారం జగదవ్ పూర్ మండల పరిధిలోని ఇటిక్యాల కొత్తపేట గ్రామాల్లో మండల సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ దళారుల బారిన పడకుండా రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో కూడా విక్రయాలను సజావుగా సాగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన వెంటనే ఎలాంటి జాబ్ లేకుండా రైతులకు డబ్బులు చెల్లించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ చెరుకు లక్ష్మారెడ్డి, సహకార బ్యాంకు చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఇటిక్యాల కొత్తపేట గ్రామాల సర్పంచులు దీన రాజలింగం, జ్యోతి మహేష్, కొండపోచమ్మ మాజీ చైర్మన్ ఆర్. ఉపేందర్ రెడ్డి ఏఈఓ సబిత ఏపీవో ఖాజా మొహినుద్దీన్, కార్యదర్శి రేఖ, పిఏసిఎస్ సీఈవో రాములు, ఉప సర్పంచ్ అమరేందర్ రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

మెటల్‌కుంట బాధితురాలికి

రూ:2.20 లక్షల ఆర్థిక సాయం అందజేత



న్యాల్‌కల్, నవంబర్ 13(జనంసాక్షి): గత కొంతకాలంగా అనారోగ్యాన్ని గురై అస్వస్థకు గురైన బాధితురాలికి రూ:2.20 లక్షల ఆర్థిక సహాయాన్ని అంద చేశారు. మండలంలోని మెటల్ కుంట గ్రామానికి చెందిన బాగమ్మ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

విషయాన్ని తెలుసుకున్న గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు రాజేందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కే.మాణిక్ రావు దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. మెరుగైన చికిత్సల నిమిత్తం రూ:2.20 లక్షలు ఎల్ఓసి ,(లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. బాగమ్మ కోలుకునేంతవరకు మరింత మెరుగైన చికిత్స అందించాలని ఎమ్మెల్యే వైద్యా సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో విపక్ష బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, మచ్చేందర్, రాజేందర్ రెడ్డి, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ

కేంద్రాలను తనిఖీ చేసిన సర్పంచ్



బెజ్జంకి, నవంబర్ 13 (జనంసాక్షి): మండలంలోని గూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్ శుక్రవారం పంచాయతీ కార్యదర్శి మెరుగు యాదగిరితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, ఇతర సమస్యలను పరిశీలించి ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలను గ్రామసభలో చర్చించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే గ్రామపంచాయతీ లక్ష్యమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు పట్ల ప్రత్యేక బాధ్యతతో వ్యవహరిస్తామని వెల్లడించారు.

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపిన బాలల దినోత్సవ వేడుకలు



బెజ్జంకి, నవంబర్ 13 (జనంసాక్షి): మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ హైస్కూల్‌లో శుక్రవారం ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తరగతుల్లో పాఠాలు బోధించారు. ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఉత్తమంగా ఉపాధ్యాయుల పాత్ర పోషించిన వారికి బెస్ట్ యాక్టింగ్ టీచర్ అవార్డులు అందజేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని కరస్పాండెంట్ బోనాల పద్మ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్.నీరజ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన

రైతులకు పరిహారం అందించాలి

- నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా. సహాయ కార్యదర్శి.డి కుమార్



సంగారెడ్డి, నవంబర్ 13 (జనంసాక్షి):
పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపోయిన పంటకు పరిహారం అందించాలని కోరారు. ఎకరాకు రూ.30 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని కోరారు. రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను మాఫీ చేయడంతోపాటు రుణాలను తిరిగి చెల్లించే గడువును పొడిగించి, కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 15 నుంచి 18 వరకు నల్లగొండలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ 36వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15న లక్ష మంది రైతులతో నిర్వహించే బహిరంగ సభకు సంగారెడ్డి జిల్లాలోని రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

30 మంది ప్రయాణికులు ఉంటే మీ వద్దకే ఆర్టీసీ బస్సు

- కార్తీకమాస తీర్థయాత్రలు, టూర్లకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు
- నర్సాపూర్ ఆర్టీసీ డిఎం రామ్మోహన్



కొల్చారం, నవంబర్ 13(జనంసాక్షి): కార్తీకమాసం సందర్భంగా భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సు సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు నర్సాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ రామ్ మోహన్ తెలిపారు. కనీసం 30 మంది ప్రయాణికులు ఒక బృందంగా ఉంటే వారు కోరుకున్న ప్రాంతానికి నేరుగా వారి వద్దకే ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. శబరిమల, గాణుగాపూర్, యాదగిరి గుట్ట, శ్రీశైలం, అరుణాచలం, తిరుపతి, వేములవాడ తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రయాణించే ప్రాంతం, దూరాన్ని బట్టి బస్సు చార్జీలు నిర్ణయించబడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డీఎం రామ్ మోహన్ సూచించారు. మరిన్ని వివరాలు, బస్సుల బుకింగ్ కోసం 63047 54602 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రామాయంపేట మున్సిపాలిటీలో తహసీల్దార్ క్షేత్రస్థాయి పర్యటన

- ఇందిరమ్మ ఇళ్లు, కమ్యూనిటీ సోక్‌పిట్ల పరిశీలన.. విత్తన దుకాణాల్లో తనిఖీలు

రామాయంపేట, నవంబర్ 13 (జనంసాక్షి): మున్సిపాలిటీ పరిధిలో తహసీల్దార్ రజినీకుమారి క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతి, లబ్ధిదారుల వివరాలు తెలుసుకొని నాణ్యతతో పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్‌తో కలిసి విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో యాసంగిలో వరికి బదులుగా మొక్కజొన్న, జొన్న వంటి ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని సూచించారు.



గుర్తింపు పొందిన నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు.

పంటల మార్పిడి, నీటి సంరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమం



కొల్చారం, నవంబర్ 11 (జనంసాక్షి): ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కొల్చారం మండలంలోని రాంపూర్, కిష్టాపూర్ గ్రామాలలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించి రైతులకు పంటల మార్పిడి, నీటి సంరక్షణ, వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్వేతకుమారి మాట్లాడుతూ.. భూగర్భ జలమట్టం తగ్గుతున్న నేపథ్యంలో నీటి లభ్యతను బట్టి తక్కువ నీటితో సాగయ్యే మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, అలసంద, పొద్దుతిరుగుడు, వేరుశనగ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అనుకూలమైన భూముల్లో ఆయిల్‌పామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం పొందవచ్చని వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా కూరగాయల సాగుచేపట్టాలని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, చిన్న, సన్నకారు, బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా మాట్లాడుతూ.. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టి, నీటి పొదుపు పద్ధతులు పాటించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. విజిబిరామ్ పథకం ద్వారా గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, గ్రామస్థాయిలో సోక్‌పిట్స్, వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్స్ నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసిపట్టుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ఏఈ మాట్లాడుతూ ప్రతి ఇంటి నీటి కనెక్షన్‌కు ఆన్-ఆఫ్ వాల్వ్ ఏర్పాటు చేసుకొని అవసరమైనప్పుడు మాత్రమే నీటిని వినియోగించాలని, వృథాను అరికట్టాలని కోరారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిఓ, ఏపీఓ, మిషన్ భగీరథ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు నెల్లి రాజు సంగమేశ్వర్, స్వప్న ఊశయ్య, ఉపసర్పంచులు శ్రీశైలం, నిర్మల శేఖర్ యాదవ్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ జంగిడి పోచయ్య, రైతులు పాల్గొన్నారు.

కోహీర్‌లో కుటుంబ కలహాలు విషాదాంతం.. భర్త దాడిలో భార్య మృతి!

- డబ్బుల కోసం నిత్యం వేధింపులు.. కర్రతో తలపై దాడి
- గతంలోనూ కత్తితో దాడి చేసినట్లు ఫిర్యాదు



కోహీర్, నవంబర్ 13 (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లా కోహీర్ పట్టణంలోని మిషన్ కాంపౌండ్ ప్రాంతంలో కుటుంబ కలహాలు విషాదాంతంగా మారాయి. భర్త సురేష్ అలియాస్ జైపాల్ కర్రతో తలపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన భార్య నాగరిగారి భాగ్యమ్మ (30) చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో ఇద్దరు కుమార్తెలు తల్లిని కోల్పోయారు.

పోలీసులకు అందిన ఫిర్యాదు ప్రకారం.. భాగ్యమ్మకు సుమారు 15 ఏళ్ల క్రితం సురేష్‌తో వివాహమైంది. భర్త మద్యానికి బానిసై వ్యక్తిగత ఖర్చుల కోసం డబ్బులు ఇవ్వాలని తరచూ వేధించేవాడని మృతురాలి సోదరి శకుంతల పేర్కొన్నారు. నవంబర్ 13న ఉదయం డబ్బుల విషయంలో గొడవ జరగగా, ఆగ్రహంతో సురేష్ వంట కర్రతో భార్య తలపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబ సభ్యులు కోహీర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. గత నవంబర్ 8న కూడా డబ్బుల విషయంలో గొడవపడి సురేష్ కత్తితో దాడి చేయడంతో భాగ్యమ్మ చేతికి గాయమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. శకుంతల ఫిర్యాదు మేరకు కోహీర్ పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

బాలికల గురుకులంలో షీ బాక్స్ ఏర్పాటు



సిర్గాపూర్, నవంబర్ 13 (జనంసాక్షి): మండలంలోని TGTWURJC బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో షీ బాక్స్‌ను ఏర్పాటు చేశారు. బాలికలు మానసికంగా, శారీరకంగా ఎదుర్కొంటున్న సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పంచుకోలేని సందర్భాల్లో నిర్భయంగా ఫిర్యాదు చేసేందుకు ఈ విధానాన్ని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. బాలికలు తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో బాక్స్‌లో వేస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేష్ వివరించారు. ఈ విధానం బాలికలకు భద్రత, భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ రజని, రఘులత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి షీ బాక్సుల ఏర్పాటు

- రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్



రాయికోడ్, నవంబర్ 13 (జనంసాక్షి): విద్యార్థినులు తమ సమస్యలు, వేధింపులను గుర్తింపు గోప్యంగా ఉంచి పోలీసులకు తెలియజేసేందుకు ప్రతి పాఠశాలలో షీ బాక్సులు ఏర్పాటు చేస్తున్నట్లు రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు శుక్రవారం రాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు పాఠశాలల్లో షీ టీమ్స్ సహకారంతో షీ బాక్సులు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, అల్లాపూర్ గురుకుల పాఠశాల, శ్రీ వివేకానంద హైస్కూల్, రాధాకృష్ణ మెమోరియల్ స్కూల్‌లో వీటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఈవ్ టీజింగ్, లైంగిక, సైబర్ వేధింపులు సహా ఏ సమస్యనైనా షీ బాక్సుల ద్వారా రహస్యంగా తెలియజేయవచ్చన్నారు. అందిన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. షీ టీమ్స్ సిబ్బంది బాలికలకు వ్యక్తిగత భద్రత, సైబర్ నేరాలు, వేధింపుల నివారణపై అవగాహన కల్పించారు. బాలికలు భయపడకుండా చదువుకునే సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కాపాడుకుందాం...

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కిష్టపురం లక్ష్మణ్
- సిద్దిపేట జిల్లా కార్మిక అధికారికి వినతి



సిద్దిపేట, నవంబర్ 13 (జనంసాక్షి): ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ ఆరోపించారు. శుక్రవారం సిద్దిపేటలో అసిస్టెంట్ కార్మిక అధికారి (ఏఎల్ఓ) జ్యోతికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కోట్ల రూపాయలను ఐటీఐ సెంటర్ల నిర్మాణం, రక్త పరీక్షల పేరుతో సీఎస్సీ హెల్త్ కేర్ సెంటర్ కు ఖర్చు చేస్తున్నారని, సహజ మరణం, ప్రమాద మరణాల క్లెయిములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పజెప్పి నిధులను దుర్వినియోగం చేశారన్నారు. జులై 2026తో ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీతో అగ్రిమెంట్ ముగిసినా, డెత్ క్లెయిములను లేబర్ డిపార్ట్‌మెంట్ స్వీకరించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆధార్ అప్ డేట్, పేర్ల సవరణ, రెన్యువల్ అధికారాలన్నీ రాష్ట్ర బోర్డు వద్దే ఉంచి ఏఏఎల్ఓకు అధికారం లేకుండా చేయడంతో కార్మికులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. నెలల తరబడి క్లెయిములు పెండింగ్ లో ఉంచుతున్నారని, మీ-సేవ వద్ద దళారీ వ్యవస్థ పెరిగి నిజమైన కార్మికులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఏఎల్ఓ, డీసీఎల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కార్మిక అడ్డాల వద్ద షెల్టర్లు నిర్మించాలని, భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ కార్డులు, 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని, సీఎస్సీ హెల్త్ టెస్టులను రద్దుచేసి సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి సభ్యుడు అందే అశోక్, జిల్లా అధ్యక్షుడు బెక్కంటి సంపత్, జిల్లా నాయకులు బియ్య బాలరాజు, వలబోజు నరసింహాచారి, గోమవరపు నర్సయ్య, నర్సిరెడ్డి మల్లేశం, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఐక్యతే మన బలం... పెన్షన్ భద్రతే మన లక్ష్యం

- 17న సామూహిక సెలవు పెట్టాలని పిలుపునిచ్చిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మహదేవ్



కృష్ణ, నవంబర్ 13 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నారాయణ పేట జిల్లా అధ్యక్షులు ఎన్. కృపాకర రెడ్డి ఆదేశాను సారం నర్వ మండల సిపి ఎస్ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు మహదేవ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం. మునెప్ప మాట్లా డుతూ,కృష్ణా మండలం లోని సిపిఎస్ ఉద్యోగులందరినీ ఐక్యంగా సమన్వయం చేస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అలాగే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం సాధన కోసం సంఘటితంగా పోరాడాల ని, ఇందులో భాగంగా నవంబర్ 17న సామూహిక సెలవు పెట్టాలని పిలుపు నిచ్చారు. నూతనంగా ఎన్నికైన కృష్ణా మండల కార్యవవర్గం మండల అధ్యక్షుడుగా నల్లే శివరాజ్, ప్రధాన కార్యదర్శి: స్వామినాథ్,అసోసియేట్ ప్రెసిడెంట్అభిలాష్,కోశాధికారి తిరుపతయ్య మండల మహిళా విభాగం కన్వీనర్: మాధవి మండల మహిళా విభాగం కన్వీనర్ గీతా, ఉపాధ్యక్షులు ఆంజనేయులు,కార్యదర్శులు ఖాసీం,రవి, సమన్వయ సభ్యుడు రంగారావు, వెంకటయ్య, బాలువివేక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మహదేవ్, నాయకులు రాఘవేంద్ర, అనిల్ కుమార్ మండలంలోని ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బ్రహ్మోస్ బాధిత రైతులకు రూ.32.46 కోట్ల పరిహారం చెక్కులు

- ఎకరాకు రూ.20 లక్షల పరిహారం..
- సీఎం చొరవతోనే సాధ్యమైంది: ఎమ్మెల్యే జీఎంఆర్
- దేవరకద్ర రక్షణ పరిశ్రమకు కీలక కేంద్రంగా ఎదుగుతుంది



దేవరకద్ర, నవంబర్ 13 (జనంసాక్షి):
దేవరకద్ర నియోజకవర్గంలో ఏర్పాటు కానున్న బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ కోసం భూములు కోల్పోతున్న రైతులకు ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. దేవరకద్ర ఎమ్మార్వో కార్యాలయం వద్ద బస్వాయిపల్లి, జీనుగురాళ్ల, చౌదర్‌పల్లి గ్రామాలకు చెందిన 89 మంది రైతులకు రూ.32 కోట్ల 46 లక్షల 50 వేల పరిహారాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ మార్కెట్ విలువ ప్రకారం ఎకరాకు రూ.14.50 లక్షలు మాత్రమే వచ్చే అవకాశం ఉండగా, రైతుల విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. సీఎం వెంటనే అంగీకరించడంతో రైతులకు మెరుగైన పరిహారం అందించడం సాధ్యమైందన్నారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రాజెక్టులో ఉద్యోగావకాశాల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. బ్రహ్మోస్ యూనిట్ ఏర్పాటుకు దేశంలోని పలు రాష్ట్రాలు పోటీపడినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు దేవరకద్రకు వచ్చిందని పేర్కొన్నారు. ఈ యూనిట్‌తో పాటు అనుబంధ పరిశ్రమలు కూడా ఏర్పాటవుతాయని, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్, ఐటీ, పరిశోధన, రవాణా, హోటల్ రంగాల్లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. దేవరకద్ర రక్షణ పరిశ్రమకు కీలక కేంద్రంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.





రక్షణ శాఖ ప్రణాళిక ప్రకారం మూడు గ్రామాల పరిధిలో మొత్తం 416 ఎకరాలు అవసరమని, ఇందులో 347 ఎకరాలు ప్రైవేటు, 68 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని వివరించారు. జూన్ 29, 2026న భూసేకరణ ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. రైతులతో చర్చించి వారి అంగీకారం పొందామని, ఇచ్చినమాట ప్రకారం నెల రోజుల్లోనే పరిహారం అందిస్తున్నామని చెప్పారు. మిగిలిన రైతులకు త్వరలో చెక్కులు అందజేస్తామని, బోర్లు, పైప్‌లైన్లకు కూడా నష్టపరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

కోహెడ, నవంబర్ 13 (జనంసాక్షి):
ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుడు గోవిందు వెంకటేశం డిమాండ్ చేశారు. శుక్రవారం అయన ప్రకటనలో మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మూడేళ్లు గడుస్తున్నా అమలు చేయలేదని విమర్శించారు. కేకే కమిటీ ద్వారా ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ చేపట్టిన నేపథ్యంలో అర్హులందరికీ హామీలు నెరవేర్చాలన్నారు. కోహెడ మండల కేంద్రంలోని మర్రిచెట్టు ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తింపు పొందిన ఉద్యమకారులకు కేటాయించాలని కోరారు. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే, మండల కాంగ్రెస్ నాయకులు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎల్‌నినోపై అవగాహన గ్రామసభలు




అల్లాదుర్గం, నవంబర్ 13 (జనంసాక్షి):
మండల పరిధిలోని బహిరన్‌దిబ్బ, వెంకట్రావుపేట గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినో వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ మార్పులు, తక్కువ వర్షపాతం, నీటి లభ్యత తగ్గే పరిస్థితుల గురించి వివరించారు. రైతులు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేసుకునే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని, పంట మార్పిడి విధానాన్ని పాటించాలని సూచించారు. అలాగే అందు బాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ పంటల ప్రణాళిక రూపొం దించుకోవాలని రైతులకు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వేద ప్రకాష్ రెడ్డి,తహశీల్దార్ మల్లయ్య, సర్పంచులు వీరప్ప, శ్రీనివాస్ రెడ్డి, ఎంఏఓ, నెలవంక, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు

సాఫ్ట్‌బాల్‌లో జాతీయ స్థాయికి తూప్రాన్ గీతా కాలేజీ విద్యార్థిని



తూప్రాన్, నవంబర్ 12 (జనంసాక్షి): అండర్-19 సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన తూప్రాన్ గీతా కళాశాల సీఈసీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని అక్షిత జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 4 నుంచి 6 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె ప్రతిభ చాటింది. ఈ నెల 18 నుంచి 22 వరకు చండీగఢ్‌లో జరిగే ఎస్‌జీఎఫ్ఐ జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననుంది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్‌పర్సన్ ఉష, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు,పీఈటీ మహేష్,అధ్యాపకులుఅక్షితను అభినందించారు.

భజన బృందానికి సౌండ్ స్పీకర్లు అందించిన సర్పంచ్



ఖిల్లా ఘనపురం, నవంబర్ 13 (జనంసాక్షి):
మండల కేంద్రంలోని శ్రీ వీరాంజనేయ భక్త భజన బృందం సభ్యుల విజ్ఞప్తి మేరకు సర్పంచ్ ఆగారం పద్మమ్మ ప్రకాష్ శుక్రవారం నూతన సౌండ్ స్పీకర్లను అందజేశారు. భజన కార్యక్రమాలకు సహకరించిన సర్పంచ్‌కు బృందం సభ్యులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగస్వామి పటేల్, కాగితాల శ్రీనివాసులు, పోలిశెట్టి శ్రీనివాసులు, రాములు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళలే టార్గెట్.. చైన్ స్నాచర్ అరెస్ట్



సదాశివపేట, నవంబర్ 13 (జనంసాక్షి): ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని బంగారు ఆభరణాలు అపహరిస్తున్న చైన్ స్నాచర్‌ను సదాశివపేట పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి బంగారు పుస్తెల తాడుతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 9న పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న జిరాక్స్ షాపులో బాధితురాలు పేపర్లు తీసుకునేందుకు వంగిన సమయంలో నిందితుడు ఆమె మెడలోని పుస్తెలతాడును లాక్కొని పరారయ్యాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించారు. గద్వాల జిల్లా ఐజ మండలం తుంకుంటకు చెందిన తంబలి కోటేశ్వర్ అలియాస్ కోటి (39)గా గుర్తించారు.
మద్యం, సిగరెట్లు, ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి అప్పులు తీర్చేందుకు చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. సదాశివపేట, జహీరాబాద్, శంషాబాద్ ప్రాంతాల్లోనూ నేరాలకు పాల్పడినట్లు అంగీకరించాడు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కేసు ఛేదించిన పోలీసు సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ అభినందించారు. మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



కొండపాక, నవంబర్ 14 (జనంసాక్షి): కుకునూరుపల్లి జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని సాంస్కృతిక, యోగా, ఆటల పోటీలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బచ్చలి సత్తయ్య, ఇన్‌చార్జి హెచ్ఎం హేమలత మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, ఉచిత నిర్బంధ విద్య, బాల కార్మిక నిర్మూలనపై అవగాహన కల్పించారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, వారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం అందరి బాధ్యతని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణకు 40 శాతం సబ్సిడీ

- కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి



కొల్చారం, నవంబర్ 13(జనంసాక్షి): రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు అందించేందుకు ప్రభుత్వం కస్టమ్ హైరింగ్ సెంటర్ల ఏర్పాటును ప్రోత్సహిస్తుందని మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. ఈ పథకం ద్వారా పరికరాల కొనుగోలుపై 40 శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. అర్హులైన ఎఫ్ పి ఓ, పిఎసిఎస్‌లు, మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు.

దాడి.. నిందితుడికి మూడేళ్ల జైలు

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి):
యువకుడిపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేసులో నిందితుడికి సంగారెడ్డి కోర్టు మూడేళ్ల సాధారణ జైలు శిక్ష విధించింది. 2019 నవంబర్ 2న సంగారెడ్డిలోని గుంజ్ మైదాన్ వద్ద షేక్ షాదుల్లాపై మఖ్దుమ్‌నగర్‌కు చెందిన మొహమ్మద్ షరీఫ్ కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణ అనంతరం నిందితుడిని దోషిగా నిర్ధారించిన న్యాయమూర్తి ఎం.సతీష్ కుమార్ మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.400 జరిమానా విధించారు. పటిష్టమైన దర్యాప్తు, సాక్ష్యాధారాలతో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు.

దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు



రామాయంపేట, నవంబర్ 13 (జనంసాక్షి):
ప్రభుత్వ ఆదేశాల మేరకు రామాయంపేట మండల పరిధిలోని దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మానసిక ఉల్లాసం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు జయనిర్మల, నాగమణి, రమేష్, ఆశయ్య, ఐఈఆర్ ఉపాధ్యాయులు కనకరాజు, గౌతమి, స్వాతి, ప్రియాంక, ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వెలిమల అభివృద్ధికి రూ.30 లక్షల నిధులు....

- సీసీ రోడ్లు, వరద నీటి కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ..

రామచంద్రాపురం, నవంబర్ 13 (జనంసాక్షి): ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమల గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. వెలిమల గ్రామంలో రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, వర్షపు నీటి వరద కాలువ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముత్తంగి డివిజన్ పరిధిలోని విలీన గ్రామాల్లో ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా నిధులు కేటాయిస్తున్నామని వివరించారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పటాన్‌చెరు డిప్యూటీ కమిషనర్ కావ్య, తెల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రాములుగౌడ్, డీఈ కృష్ణవేణి, మాజీ కౌన్సిలర్లు రవీందర్‌రెడ్డి, కొమరయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు...

అమీన్‌పూర్, నవంబర్ 13 (జనంసాక్షి): మహిళను మోసపూరితంగా ఆటోలో ఎక్కించుకుని నిర్మానుష్య ప్రాంతంలో అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిని అమీన్‌పూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



పోలీసుల వివరాల ప్రకారం.. మేడ్చల్ వెళ్లేందుకు పటాన్‌చెరు బస్టాప్‌లో బస్సు కోసం వేచి ఉన్న మహిళను, బస్సు టికెట్ ధరకే గమ్యస్థానానికి చేరుస్తానని నమ్మించి ఆటోలో ఎక్కించుకున్నాడు. బొమ్మకుంట శివారులోని పాడుబడిన షెడ్డు వద్దకు తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించగా, ఆమె ప్రతిఘటించి కేకలు వేయడంతో నిందితుడు పరారయ్యాడు.

బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు గండిగూడకు చెందిన ఆటో డ్రైవర్ సంపంగి నర్సింలును శనివారం అరెస్టు చేశారు. నేరానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

ఈ నెల 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

- 20వ తేదీ వరకు వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి): 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు సంగారెడ్డిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు, పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కార్యదర్శి మనోజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వివరాలు వెల్లడించారు.

ఈ నెల 14న ఉదయం 11 గంటలకు వారోత్సవాల ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. వారోత్సవాల్లో భాగంగా 14న ప్రారంభోత్సవం, బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న జూనియర్, సీనియర్ విభాగాల్లో వ్యాస రచన పోటీలు, 17న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోటీలు, 18న చిత్రలేఖనం పోటీలు, 19న మహిళా దినోత్సవం నిర్వహించనున్నారు.

20న వివిధ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేసి, ముగింపు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీల్లో తమ ప్రతిభను చాటుకోవాలని, జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని చైర్మన్ అంజయ్య, కార్యదర్శి మనోజ్ కుమార్ కోరారు.

మత్తు పదార్థాలతో జీవితాలు ఛిన్నాభిన్నం.. న్యాయమూర్తి సౌజన్య

- విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

రామచంద్రపురం, నవంబరు 13(జనంసాక్షి): మత్తు పదార్థాల వినియోగం జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సౌజన్య అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, చెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని సూచించారు. శుక్రవారం బీహెచ్ఈఎల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసవుతున్నట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.



మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

బాలలు తమ సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సహాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రామచంద్రాపురం మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రామచంద్రాపురం ఎన్ఐ ప్రియదర్శిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవుడు అందరివాడు.. మరి గుళ్లు కులాలవారీగా ఎందుకు మారుతున్నాయి?

పెద్ద శంకరంపేట, నవంబర్ 13 (జనంసాక్షి): భారతీయ సమాజంలో ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సామాజిక, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకలు. దేవుడి దృష్టిలో అందరూ సమానమే అని చెబుతుంటాం. కానీ నేటి సమాజంలో కులాలవారీగా ప్రత్యేక ఆలయాలు నిర్మించుకోవడం, భక్తి కంటే కుల ప్రాధాన్యత పెరుగుతోందా అనే ప్రశ్నను లేవనెత్తుతోంది.

ఒకప్పుడు ఊరంతటికీ ఒకే గుడి...

గతంలో గ్రామంలో ఒకే ఆలయం ఉండేది. అందులో అన్ని కులాల ప్రజలు కలిసి పూజలు, ఉత్సవాలు నిర్వహించేవారు. ఆలయ నిర్మాణం నుంచి నిర్వహణ వరకు వివిధ వృత్తుల వారు భాగస్వాములయ్యేవారు. జాతరలు, అన్నదానాలు సామాజిక ఐక్యతకు వేదికలుగా నిలిచేవి. కాలక్రమేణా ఆర్థిక, రాజకీయ, సామాజిక మార్పులతో 'మన ఊరి గుడి' అనే భావన స్థానంలో 'మా కులం గుడి' అనే ధోరణి పెరుగుతోంది.

ఆలయాల వెనుక ఆధిపత్య పోరా?

ఆలయ కమిటీల్లో పదవులు, నిర్వహణ, ఆదాయంపై ఆధిపత్యం కోసం జరిగే పోటీలు కూడా ప్రత్యేక ఆలయాల నిర్మాణానికి కారణమవుతున్నాయి. తమకు తగిన గుర్తింపు, గౌరవం లభించడం లేదని భావించే వర్గాలు సొంత ఆలయాలను నిర్మించుకుంటున్నాయి. మరోవైపు కుల సంఘాల బలోపేతం, రాజకీయ ప్రయోజనాలు కూడా ఈ ధోరణికి కారణమవుతున్నాయి.

భక్తి వేరు.. కులం వేరు

ప్రతి కులానికి ప్రత్యేక ఆచారాలు, కులదైవాలు ఉండటం తప్పు కాదు. తమ సంప్రదాయాలను కొనసాగించడంలో తప్పులేదు. అయితే వాటి పేరుతో ఇతరులను దూరం పెట్టడం సరికాదు. ఆర్థికంగా బలహీనమైన వర్గాలకు సొంత ఆలయాలు నిర్మించుకునే స్థోమత లేకపోవచ్చు. అలాంటప్పుడు అందరి కోసం ఉన్న ఆలయాల్లో వారికి సమాన గౌరవం, ప్రవేశం కల్పించాలి.

ఆడంబరం కంటే ఆధ్యాత్మికత ముఖ్యం...

ఆలయాల నిర్మాణం భక్తికి ప్రతీకగా ఉండాలి కానీ కుల గొప్పతనాన్ని చాటుకునే పోటీగా మారకూడదు. గోపురాల ఎత్తు, నిర్మాణ వ్యయం కంటే భక్తుల మధ్య సమానత్వం, సోదరభావం ముఖ్యమైనవి.

ఐక్యతే నిజమైన ఆధ్యాత్మికత...

ఏ కుల సంఘం ఆలయం నిర్మించినా ఉత్సవాలకు అన్ని కులాల వారిని ఆహ్వానించాలి. పిల్లలకు కుల భేదాలను నేర్పకుండా దేవుడు అందరివాడనే భావనను పెంపొందించాలి. భక్తి మనుషులను కలపాలి కానీ విడదీయకూడదు. 'మా కులం గుడి' అనే ఆలోచన మారి 'మన ఊరి గుడి.. మన అందరి గుడి' అనే భావన వచ్చినప్పుడే సామాజిక సమానత్వం, నిజమైన ఆధ్యాత్మికత సాధ్యమవుతాయి.

రామ్‌నగర్ కాలనీలో 5 లక్షల లీటర్ల జీఎల్ఎస్ఆర్ నిర్మాణానికి ప్రతిపాదన

- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం..
- స్థల పరిశీలన చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు



గుమ్మడిదల, నవంబర్ 13 (జనంసాక్షి): గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రామ్‌నగర్ కాలనీలో 5 లక్షల లీటర్ల సామర్థ్యంతో గ్రౌండ్ లెవల్ స్టోరేజ్ రిజర్వాయర్ (జీఎల్ఎస్ఆర్) నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు ప్రతిపాదిత స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ దశరథ్, తహసీల్దార్ పరమేశం, మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన స్థల అనుకూలత, సాంకేతిక అంశాలపై అధికారులు చర్చించారు. జీఎల్ఎస్ఆర్ నిర్మాణం పూర్తయితే నీటిని నిల్వచేసి, అక్కడి నుంచి గుమ్మడిదల గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న నీటి ట్యాంకులకు సరఫరా చేసేలా ప్రణాళిక రూపొందించనున్నారు.

ఈ రిజర్వాయర్ అందుబాటులోకి వస్తే గ్రామంలోని అన్ని ప్రాంతాలకు సమన్వయంతో తాగునీరు సరఫరా చేయడంతో పాటు వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని నివారించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రజల తాగునీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, నాయకులు వెంకట్రాంరెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్, అధికారులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా అన్నదాన సేవ

- ధరూర్ క్రైస్తవ జాతరకు పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు అన్నదానం, చల్లని పానీయాల పంపిణీ

కోహీర్, నవంబర్ 13 (జనంసాక్షి): మతాలు వేరైనా మానవత్వం ఒక్కటేనని, ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవమే సమాజ ఐక్యతకు పునాదులని సంగారెడ్డి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ముల్తానీ అన్నారు. మతసామరస్యాన్ని చాటుతూ ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. శుక్రవారం కోహీర్ మండలం మానియర్‌పల్లి గ్రామం మీదుగా ధరూర్ క్రైస్తవ జాతరకు పాదయాత్రగా వెళ్తున్న భక్తుల కోసం ప్రత్యేక సేవా కార్యక్రమం చేపట్టారు. సుదూర ప్రాంతాల నుంచి కాలినడకన ప్రయాణిస్తున్న భక్తులకు అన్నం పొట్లాలు, చల్లని పానీయాలు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా మహమ్మద్ ముల్తానీ మాట్లాడుతూ.. భారతదేశం భిన్న మతాలు, విభిన్న సంస్కృతులకు నిలయమని, ప్రతి మతాన్ని సమానంగా గౌరవించడం అందరి బాధ్యతని అన్నారు. మతాలు మనుషులను విడదీయడానికి కాకుండా ప్రేమ, సోదరభావం, మానవత్వాన్ని పెంపొందించడానికి దోహదపడాలని పేర్కొన్నారు. ఇతర మతాల ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములై సేవ చేయడం ద్వారా ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు.

ఎండలో పాదయాత్ర చేస్తున్న భక్తులకు ఆహారం, పానీయాలు అందించడం చిన్న సేవ అయినా వారికి ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. మతాలకు అతీతంగా మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జ్యోతి నర్సింలు, ఎరుపుల నగేష్, ఎర్ర అశోక్, నుల్క ప్రశాంత్, గడ్డమిది అంజన్న, గణపురం రాజు, గడ్డం సూదాం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలి...

• ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి





మెదక్ బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి): రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసాతో పాటు జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పథకం విధివిధానాలు, నమోదు ప్రక్రియ, ప్రచార కార్యక్రమాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ..

కులమతాలు, ఆదాయ పరిమితులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా కల్పించడమే పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. నవంబర్ 19న పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సామాజిక, ఆర్థిక సర్వేలో సేకరించిన కుటుంబాల వివరాలు, రేషన్ కార్డుల సమాచారంతో నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలను కూడా సర్వే ఆధారంగా గుర్తించి పథకంలో చేర్చాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్, పట్టణాల్లో మున్సిపల్ శాఖల సమన్వయంతో గ్రామాలు, వార్డులు, డివిజన్లలో ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వాటి తేదీలు, సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. బీమా మొత్తానికి ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకునే అవకాశం కుటుంబాలకు ఉందని తెలిపారు. దరఖాస్తు వివరాలను కుటుంబ సభ్యులకు పూర్తిగా చదివి వినిపించి, అర్థమయ్యేలా వివరించిన తర్వాతే సంతకాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నవంబర్ 14 నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 17, 18 తేదీల్లో నమోదు ప్రక్రియపై ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.

నమోదులో ఖచ్చితత్వం పాటించాలి: సీఎస్

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.. నమోదు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు, బీమా లబ్ధిదారులు, నామినీల వివరాలను తప్పుల్లేకుండా నమోదు చేయాలన్నారు. నవంబర్ 19 నుంచి 15-20 రోజుల్లో నమోదు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో మెదక్ అదనపు కలెక్టర్ నగేష్, సీపీఓ సురేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు



కేటీదొడ్డి, నవంబర్ 13(జనంసాక్షి):

కుచినెర్ల పీఎం శ్రీ ఎంపీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం కె.మహేష్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు క్విజ్, స్పెల్లింగ్, నృత్య, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. చదువుతో పాటు కళలు, క్రీడల్లోనూ రాణించాలని ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోతేపల్లిలో ఘనంగా యాదవుల సదర్ ఉత్సవాలు



వెల్దండ, నవంబర్ 13 (జనంసాక్షి):

వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవుల సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు యాదవ సంఘ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమం బీఆర్ఎస్ మండల నాయకులు అంజి మాస్టర్ ఆధ్వర్యంలో కొనసాగింది. పోతేపల్లి గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సదర్ ఉత్సవాన్ని విజయవంతం చేయడంలో రామస్వామి యాదవ్, ముంత మల్లేష్ యాదవ్, కడారి శ్రీకాంత్ యాదవ్, జగదీష్ యాదవ్, బోయిన మల్లేష్ యాదవ్ ముందుండి నడిపించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ వావిళ్ల యాదగిరి యాదవ్, బాలు యాదవ్, ఉడుత శివ యాదవ్, శేఖర్ యాదవ్, వేణు యాదవ్ తదితర యాదవ యువకులు పాల్గొన్నారు. విజయవంతంగా నిర్వహించిన వారికి అంజి మాస్టర్ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్ అకస్మాత్తు మృతి



చేర్యాల, నవంబర్ 13 (జనంసాక్షి): మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బీర వెంకటయ్య (50) అకస్మాత్తుగా మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ఓ డిపోలో సీనియర్ డ్రైవర్‌గా పని చేస్తున్న వెంకటయ్య ఇటీవల అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, ఊపిరితిత్తుల సమస్య ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యాయంగా పలకరించే మంచి మనసున్న వ్యక్తిగా వెంకటయ్యకు గ్రామంలో మంచి పేరు ఉంది. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ సిబ్బంది, గ్రామ ప్రముఖులు పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

డిగ్వాల్ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా బాలల దినోత్సవం

• చాచా నెహ్రూ ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి: ఎంఈఓ జాకీర్ హుస్సేన్



కోహీర్, నవంబర్ 13 (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం డిగ్వాల్ జెడ్పీహెచ్ఎస్‌తో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిగ్వాల్ పాఠశాలలో ఎంఈఓ మహమ్మద్ జాకీర్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి, శాస్త్రీయ దృక్పథం, జాతీయ సమైక్యతకు నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణ, దేశభక్తి, సృజనాత్మకతతో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గాగిల్లాపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కల్లేపల్లి సంపత్ ఏకగ్రీవంగా ఎన్నిక



బెజ్జంకి,నవంబర్ 13(జనంసాక్షి): మండలంలోని గాగిల్లాపూర్ గ్రామ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షుడిగా కల్లేపల్లి సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శుక్రవారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోయిని ప్రశాంత్,గ్రామ సర్పంచ్ ఎర్రల జానకిరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా న్యాలం శశి,ఉపాధ్యక్షుడిగా ఎర్రల రఘును ఎంపిక చేశారు.ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆశయాలకు అనుగుణంగా దళితుల సంక్షేమం,హక్కుల సాధనతో పాటు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులి శ్రీనివాస్,మండల కార్యదర్శి పైడిపల్లి శంకర్,వార్డు సభ్యులు,బీసీ సెల్ అధ్యక్షుడు దొరగొల్ల సంతోష్,నాయకులు,యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

• మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి



చేర్యాల, నవంబర్ 13 (జనంసాక్షి):

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. చేర్యాలలోని వాసవి కాటన్ ఇండస్ట్రీస్‌లో శుక్రవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బోయిని శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన భోజనం అందించాలి

• హోటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

• ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి, నవంబర్ 13 (జనంసాక్షి): దాబా యాజమాన్యం వినియోగదారులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని సూచించారు. సంగారెడ్డిలోని మల్కాపూర్ శివారులో తాజ్ దాబా 02 ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాబాకు వచ్చే భోజన ప్రియులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని సూచించారు. అలాగే దాబా పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తాజ్ దాబా నిర్వాహకులు షరీఫ్, తాజుద్దీన్, ఖదీర్, అజీమ్, ఖమర్, శంషాద్ తదితరులు ఉన్నారు.

శివ్వంపేటకు శృంగేరి పీఠాధిపతి రాక



శివ్వంపేట, నవంబర్ 13 (జనంసాక్షి): భగలాముఖి శక్తిపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ లక్ష్మీ దంపతులు ఇటీవల కర్ణాటకలోని శృంగేరి శారదాంబ సన్నిధిలో పూజలు నిర్వహించి, శృంగేరి పీఠాధిపతి అయిన విధుశేఖర మహా స్వామిని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, మండల కేంద్రమైన శివ్వంపేట లో వెలసి దేదీప్యమానంగా వెలుగొందుతున్న భగలాముఖి శక్తిపీఠ సందర్శనానికి రావలసిందిగా వెంకటేశ్వర శర్మ లక్ష్మీ దంపతులు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర మహాస్వామి త్వరలోనే శివంపేటకు వస్తానని మాట ఇచ్చారు. అనుక్షణం లోకానికి ధర్మ నిరతిని బోధిస్తూ, తన ధర్మ విజయయాత్రలో భాగంగా డిసెంబర్ 7 సోమవారం రోజున మధ్యాహ్న 3 గంటలకు శివంపేట గ్రామానికి శృంగేరి శారద పీఠం పీఠాధిపతి విధుశేఖర స్వామీ రానున్నట్లు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దంపతులు శుక్రవారం తెలిపారు. ఇదిలా ఉండగా 1985 సంవత్సరంలో అప్పటి శృంగేరి పీఠాధిపతి భారతి తీర్థ మహాస్వామి శివంపేటకు వచ్చారు. ప్రస్తుత శృంగేరి పీఠాధిపతి శ్రీ శ్రీ విధుశేఖర మహాస్వామి శివంపేటకు రావడం మరో విశేషం.

రాష్ట్రస్థాయికి.. ఎంపిక



పాపన్నపేట, నవంబర్ 13 (జనంసాక్షి): పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా సాఫ్ట్ బాల్ విభాగంలో కళాశాల విద్యార్థి నరేష్, వాలీబాల్ విభాగంలో యువరాజ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కళాశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు,అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

ఉరివేసుకుని మహిళా ఆత్మహత్య...

ఊర్కొండ, నవంబర్ 13 (జనంసాక్షి); ఉరివేసుకుని మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం మాదారం గ్రామానికి చెందిన మీనుగ లక్ష్మమ్మ (30) తన ఇంటిలోన ఉరివేసుకుని చని పోయిందని భర్త మీనుగా ఈదమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాదేవి తెలియజేశారు. భర్త చేసిన ఫిర్యాదులో గ్రామానికి చెందిన బందిగయ్య అనే వ్యక్తి తన భార్యతో అసభ్యకరంగా ప్రవర్తించినందున అవమానాన్ని భరించ లేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది.

అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టివేత



కృష్ణ, నవంబర్ 13 (జనంసాక్షి): కృష్ణ మండలం గుడేబల్లూరులో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగ పోలీసులు తనిఖీ చేసి మద్యం సీజ్ చేశారు. గుడే బల్లూర్ శివారులో స్నేహ ఫ్యాక్టరీ సమీపంలో గల ఈడిగ వెంకటేష్ మహదేవ్ చాయ్‌షాప్‌లో అనుమతులు లేకుండా మద్యం అమ్ముతుండగా వాటిని సీజ్ చేసి వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్సై నవిద్ తెలిపారు.

32వ రోజుకు చేరుకున్న ఎన్‌హెచ్‌ఎం నిరవధిక సమ్మె

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఆశా కార్యకర్తల సంఘీభావం



నారాయణపేట నవంబర్13 (జనంసాక్షి): తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారంతో 32వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కు చెందిన పలువురు ఆశా కార్యకర్తలు సమ్మె శిబిరానికి చేరుకుని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వారు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న పోరా టానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. 32 రోజులుగా ఉద్యోగులు ఎండా, వానలను సైతం లెక్కచేయకుండా సమ్మె కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచార కరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం యూనియన్ కోశాధికారి రాఘవేందర్, సభ్యులు మోనేష్ చారి, తిరుపతి, శ్వేత శ్రీ, అన్వేష్, కిరీటి, విరోజా, సమీనా, వినోద్, నరేందర్, చందన, నవీన, సోహెల్, మునీర్, అజారుద్దీన్, రామే శ్వరి, నాగజ్యోతి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



చేర్యాల, నవంబర్ 13 (జనంసాక్షి): వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శు క్రవారం చేర్యాల పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేర్యాల ప్రాంతంలో వరి కోతలు పూర్తయి రైతులు ధాన్యాన్ని రోడ్లపై, మార్కెట్ యార్డుల్లో ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాలకు తరలించినా, జిల్లా యంత్రాంగం అన్ని కొనుగోలు కేంద్రాలను ఇప్పటి వరకు ప్రారంభించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రారంభించిన కేంద్రాల్లోనూ మిల్లులకు ట్యాగింగ్ ప్రక్రియ పూర్తి కాలేదని, సన్న వడ్ల బోనస్ పై ఇప్పటి వరకు జీవో జారీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వరి ధాన్యానికి క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, అధికారం లోకి వచ్చాక మాట మార్చి కేవలం సన్న వడ్లకే బోనస్ అంటోందని, గత యాసంగిలో కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా బోనస్ చెల్లించలేదని అన్నారు.పంట దిగుబడి తక్కువగా ఉండటంతో దళారులు సిండికేట్ గా మారి ధరలు తగ్గిస్తున్నారని, కొనుగోలు కేంద్రాల జాప్యం రైతులను మరింత నష్టాలపాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తొందరపడి తక్కువ ధరకు ధాన్యం అమ్మవద్దని, ప్రభుత్వం ప్రకటించిన రూ.2,450 మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ వచ్చే అవకాశం ఉందని, కొంతకాలం ఓపిక పట్టాలని సూచించారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో మాట్లాడానని, వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇంకా ప్రారంభం కాని కేంద్రా లను తెరిచి, మిల్లుల ట్యాగింగ్ పూర్తి చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు. అలాగే తపాసుపల్లి నుంచి చివరి ఆయకట్టు వరకు సాగునీరు విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు.

మల్కాపూర్‌లో అక్రమ వెంచర్లపై అధికారుల కొరడా

- 'జనంసాక్షి' కథనంతో అధికారుల్లో చలనం
- అక్రమ ప్రహరీ గోడలు నేలమట్టం





సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ శివారులో వెలసిన అక్రమ వెంచర్ల పై అధికారులు కొరడా ఝులిపారు. అక్టోబర్ 9న అక్రమ వెంచర్ల కలకలం అనే కథనం 'జనం సాక్షి' దినపత్రికలో ప్రచురితం కావడంతో సం బంధిత అధికారులు విచారణ జరిపి అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలని శుక్రవారం కూల్చివేశారు. మల్కాపూర్ శివారులో హెచ్‌ఎండీఏ తుది అనుమతులు లేకుండా ప్రైవేటు వెంచర్లలో నిర్మించిన ప్రహరీ గోడలను పంచాయతీ అధి కారులు కూల్చివేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని పలుమార్లు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు నోటీసులు ఇచ్చినా నిర్వాహకులు నిబంధనలు పాటించకపోవడంతో అధికారులు ఈ చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి మాట్లాడుతూ.. హెచ్‌ఎండీఏ తుది అనుమతులు లేకుండా ప్లాట్లు విక్రయించినా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధి కారి యాదగిరి, పంచాయతీ కార్యదర్శి బలరాం పాల్గొన్నారు. జనంసాక్షి కథనంపై స్పందించి అధికారులు చర్యలు తీసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళ సమైక్య భవనానికి భూమి పూజ



కృష్ణ, నవంబర్ 13 (జనంసాక్షి): కృష్ణ మండల పరిధిలోని ముడు మాల్ గ్రామంలో శుక్రవారం గ్రామ మహిళ సమైక్య భవనం నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మరియు కాంగ్రెస్ నాయకులు భూమిపూజ నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వివిజి రామ్ జి పథకం క్రింద రూల్ 10 లక్షల వ్యయంతో గ్రామంలో వివో భవనాన్ని భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కె బాల్‌రాజ్, మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘాల సమావేశాల ఆర్థిక లావాదేవీలు మరియు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించుటకు సొంతభవనం భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ భవనాన్ని నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తిచేసి మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెంది విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు,ఏఈఈ మధు, ఉపసర్పంచ్ తనయుడు జీ వెంకటేష్, ఏపీఎం వనిత కుమారి, వార్డు సభ్యులు చెన్నయ్య గౌడ్, మరియు చాకలి మారెప్ప, చాకలి గోపాల్, మరియు గ్రామ సంఘ మహిళ లీడర్లు మరియు కాంగ్రెస్ పార్టీ కాట్రు తమప్ప, వాకిటి భీమ్ శంకర్, టి నరసింహ,ఎం గోపాల్, రంగప్ప, కే లింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్య వైశ్య హనుమాన్ నగర్ ఉపాధ్యక్షుడు బాలస్వామి ప్రేమ లత పెళ్లి రోజు వేడుకలు



వెల్దండ, నవంబర్ 13 (జనంసాక్షి): కర్మంఘాట్ పరిధిలో హనుమాన్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు ఉప్పు బాలస్వామి ప్రేమలత వివాహ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాదులోని వారి నివాసం లో బంధువులు స్నేహితుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా దంపతులు ఒకరికొకరు పూలమాల వేసుకుని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బంధువులు ,మిత్రులు సత్యనారాయణ పాండు కేశవులు నరసింహ రామకృష్ణ శ్రీనివాసులు గణేష్ వెంకట్ రెడ్డి ప్రియాంక పద్మ పుల్లమ్మ పాల్గొని శాలువాలు కప్పి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు

వేడుకకు.. ఆహ్వానం



పాపన్నపేట, నవంబర్ 13 (జనంసాక్షి): కుర్తివాడ గ్రామానికి చెందిన జర్నలిస్టు మధుసూదన్ చారి శోభారాణి దంపతుల కుమార్తె వైష్ణవి వివాహం సురేష్ చారితో ఈ నెల 21న కొత్తపల్లి అనంత పద్మనాభ స్వామి వేడుక మంది రంలో జరగనుంది.

ఈ సందర్భంగా జర్నలిస్టు మధుసూదన్ మెదక్ మాజీ ఎమ్మెల్యే, భారాస జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిశారు. వివాహ పత్రికను ఆమెకు అందజేసి, ఈ వేడు కకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. నాయకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నిషేధిత గుట్కాలు పట్టివేత



కృష్ణ, నవంబర్ 13 (జనంసాక్షి): కృష్ణ మండలం గుడెబల్లూరు లో పోలీసులు శుక్రవారం సోదాలు చేసి నిషేధిత గుట్కాలు పోలీసులు పట్టుకున్నారు. సురేష్, రంగప్ప అనే వ్యక్తుల కిరణం షాపులో తనిఖీ చేయగా వారు నిషేధించిన గుట్కా పాన్ మసాలా ను అమ్ముతుండగా వాటిని సీజ్ చేసి వారి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్సై నవిద్ తెలిపారు.

ప్రగతి హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం



ఆత్మకూర్, నవంబర్ 13 (జనంసాక్షి): పట్టణంలోని ప్రగతి హైస్కూల్‌లో నెహ్రూ జయంతిని పురస్క రించుకొని బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు, ఆటపాటలు నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫయాజుద్దీన్ మాట్లా డుతూ.. చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ నెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు

- అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లాలో పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 13(జనంసాక్షి): రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సంగారెడ్డి జిల్లాలో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం విధివిధానాలు, అమలు, నమోదు ప్రక్రియ, అవగాహన కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



సంగారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులతో మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పథకం అమలుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. దరఖాస్తుల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సిబ్బంది, సాంకేతిక సదుపాయాలు, ఇతర సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రజలందరికీ పథకం గురించి అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జానకిరెడ్డి, అదనపు డీఆర్డీఓ సూర్యారావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



సిర్గాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

సిర్గాపూర్, నవంబర్ 14 (జనంసాక్షి): సిర్గాపూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ నాగారం శ్రీనివాస్, సర్పంచ్ పట్వారి శ్రీనివాసరావు పాటిల్, ఇన్చార్జ్ హెచ్ఎం లక్ష్మణ్, సీఆర్పీ శివకుమార్, ఉపాధ్యాయులు, నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బాక్స్ ఏర్పాటు

- ప్రతి శనివారం బాక్స్ తెరిచి సమస్యలపై చర్యలు.. ఎస్పై దుర్గారెడ్డి

కంగ్టి, నవంబర్ 13(జనంసాక్షి): విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి పోలీస్ శాఖ ముందడుగు వేసింది. ఇందులో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రత్యేకంగా సమస్యల బాక్స్‌ను ఏర్పాటు చేశారు.





శనివారం బాక్స్‌ను తెరిచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అవసరమైతే జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పాఠశాల పరిస్థితులపై చర్చించారు. విద్యార్థులు ఎలాంటి భయం, సంకోచం లేకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని, వారి భద్రత, సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పై భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎస్పై దుర్గారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో లేదా ఇతర ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను కాగితంపై రాసి బాక్స్‌లో వేయాలని సూచించారు. సమస్యలు తెలియజేసే విద్యార్థుల పేర్లు, వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రతి

శ్రీవాణి హైస్కూల్లో ఘనంగా ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు

- పిల్లల భవిష్యత్తు పైన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది : ప్రిన్సిపాల్

ఆత్మకూర్. నవంబర్ 13 (జనంసాక్షి): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో శ్రీవారి హైస్కూల్లో చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ముందస్తు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి లత మరియు గంగాధర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం



సమాజంపై ఉండకూడదని అందరు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు, పాఠశాల విద్యార్థులు వేషధారణాలతో కార్యక్రమాలు నిర్వహించి ఆటపాటలతో నాటికలు ఉపన్యాసాలు చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెలుగు తిరుమలేష్ సతీష్, నసీం, చైతన్య, సుభాషిత్, నాగలక్ష్మి, రుచి, శిరీష, శాంత తదితరులు పాల్గొన్నారు,

కాళోజీ సేవలు చిరస్మరణీయం - ప్రిన్సిపాల్

గద్వాల, నవంబరు 13(జనంసాక్షి): ప్రజాకవి కాళోజీ నారాయణరావు సేవలు చిరస్మరణీయమని మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా కొనియాడారు. కాళోజీ వర్ధంతిని పురస్కరించుకుని కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన రచనలు, ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కోహీర్ ప్రభుత్వ ఆసుపత్రికి శాశ్వత 108 అంబులెన్స్ కేటాయింపు

- మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి సమస్యను తీసుకెళ్లిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముజఫర్ హుస్సేన్

కోహీర్, నవంబర్ 13 (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల ప్రజలకు అత్యవసర వైద్య సేవల్లో మరింత భరోసా కలగనుంది. కోహీర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి (సీహెచ్‌సీ) ప్రభుత్వం శాశ్వతంగా 108 అంబులెన్స్‌ను కేటాయించింది. ఇప్పటివరకు అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఉండగా, తాజా కేటాయింపుతో కోహీర్ పట్టణంతో పాటు మండలంలోని పరిసర గ్రామాల ప్రజలకు సకాలంలో అత్యవసర వైద్య సేవలు అందనున్నాయి.



కోహీర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ముజఫర్ హుస్సేన్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సమస్యను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. కోహీర్ ప్రభుత్వ ఆసుపత్రికి శాశ్వత 108 అంబులెన్స్ అవసరాన్ని వివరించి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లి అంబులెన్స్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించి కోహీర్ సీహెచ్‌సీకి 108 అంబులెన్స్‌ను కేటాయించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి వద్ద అంబులెన్స్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రమాదాలు, గుండెపోటు, ప్రసవాలు, ఇతర అత్యవసర ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు రోగులను సకాలంలో ఆసుపత్రికి తరలించేందుకు ఈ అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడనుంది.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అత్యవసర సమయంలో ప్రయాణ ఇబ్బందులు తగ్గడంతో పాటు మెరుగైన వైద్య సేవలు పొందేందుకు అవకాశం కలగనుంది.

కోహీర్ ప్రాంత ప్రజల అవసరాన్ని గుర్తించి అంబులెన్స్ కేటాయించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్, మాజీ వైస్ ఎంపీపీ మహమ్మద్ షకీర్ అలీ, అబ్దుల్ మతీన్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం జాతీయ మహాసభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బండకింది అరుణ్

చేర్యాల, నవంబర్ 13 (జనంసాక్షి): ఈ నెల 15 నుండి 18 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కేంద్రమైన నల్గొండలో జరిగే అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం చేర్యాల మండలంలోని శబాష్ గూడెం, నాగపురి, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, కడవేర్గు తదితర గ్రామాల్లో పర్యటించి గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేసిందని, రైతులు ఉద్యమాలతో ప్రభుత్వ మెడలు వంచి హక్కులు



కాపాడుకున్నారని అన్నారు. దేశంలో రైతు ఉద్యమాలు ఇతర ప్రజా సంఘాల ఉద్యమాలకు మార్గదర్శకమయ్యాయన్నారు. రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కరువు నివారణ చర్యలు చేపట్టకుండా మూసీ సుందరీకరణ వెంట పడటం రైతుల పట్ల చిత్తశుద్ధి లేకపోవడమేనని విమర్శించారు. ఈ జాతీయ మహాసభలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భవిష్యత్ రైతు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారని, నవంబర్ 15న జరిగే బహిరంగ సభకు మండలంలోని రైతులు, హమాలీలు, కూలీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగపురి కనకయ్య, దండ్ల రమేష్, గుండాల బాలు, మోకు దేవేందర్ రెడ్డి, మోకు ఇంద్రం, ఎలుగు రవి, బుచ్చేల్లి నర్సింలు, శ్రీరాముల మహిపాల్, ఉల్లంపల్లి రవి, ప్రశాంత్, మర్యాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ బాలికల హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలి - పద్మ వెంకటేశ్వర్ రెడ్డి

గద్వాల, నవంబరు 13(జనంసాక్షి): గద్వాలలోని బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పద్మ వెంకటేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాత్రి ఆమె వసతి గృహాన్ని సందర్శించి, విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినులకు నాణ్యమైన సన్నబియ్యంతో పౌష్టికాహారం అందించాలని కోరారు. హాస్టల్‌కు రక్షణగా ప్రహరీ గోడ నిర్మించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, విద్యార్థినుల అత్యవసర ఆరోగ్య అవసరాల కోసం రాత్రివేళ వైద్య సేవలు అందుబాటులో



ఉంచాలని, వేడినీరు మరియు ఆర్వో వాటర్ ప్లాంట్ మరమ్మతులను తక్షణమే చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.



ప్రమాదంలో గాయపడిన మాజీ సర్పంచ్ దంపతులకు పరామర్శ

మహమ్మదాబాద్, నవంబర్ 13 (జనంసాక్షి):
రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహమ్మదాబాద్ మండలం మంగంపేట్ తండా బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ గీత, ఆమె భర్త పాండును పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. వారం రోజుల క్రితం గండీడ్ మండలం జానంపల్లి నుంచి మహమ్మదాబాద్‌కు కారులో వస్తుండగా ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో దంపతులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దిండికాడి గోపాల్, తిరుమల్ రెడ్డి, అశోక్ గౌడ్, రామ్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి: జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

- డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి



మెదక్ బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి):
జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రేవ్, నాన్‌గ్రేవ్, మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ కేసులతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. ప్రతి కేసులో పక్కా సాక్ష్యాధారాలు సేకరించి, సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేయాలని, దర్యాప్తు పూర్తి చేసి సకాలంలో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు.
మిస్సింగ్ కేసుల్లో బాధితుల ఆచూకీ గుర్తించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని, ఎన్‌బీడబ్ల్యూ కేసుల్లో వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు.
మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తనిఖీల్లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని, ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు ప్రతిరోజూ విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో పోలీసు నిఘా పెంచాలని ఆదేశించారు.



విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన 34 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రమేష్, వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండా

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి):
గిరిజన పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండా అని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..గిరిజన హక్కుల కోసం బ్రిటిష్ పాలకులపై వీరోచితంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజనుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా అని కొనియాడారు.
బిర్సా ముండా గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. బ్రిటిష్ పాలకుల దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా గిరిజనులను ఏకంచేసి ఉద్యమాన్ని నడిపించారని తెలిపారు. ఆయన చేసిన పోరాటం, త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.
గిరిజనుల అభ్యున్నతి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిర్సా ముండా ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ, ఆయన స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం బిర్సా ముండా జయంతి సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మేమంటోలు, సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ ,సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పైడిగుమ్మల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం: సర్పంచ్ శ్రీకాంత్



కోహీర్, నవంబర్ 13 (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామపంచాయతీ పరిధిలోని 8వ వార్డులో అండర్ డ్రైనేజీ, ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ కొత్తూర్ శ్రీకాంత్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ పనులతో మురుగునీటి సమస్యలు తగ్గడంతో పాటు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తామని అన్నారు. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతనిస్తూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కప్పోడా ఆశమ్మ, వార్డు సభ్యులు డప్పు కృష్ణ, జి. శ్రీనివాస్, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే



ముల్దకల్, నవంబర్ 13 (జనంసాక్షి):
మండల పరిధిలోని పాల్వాయి గ్రామంలో శుక్రవారం గ్రామానికి చెందిన కరీంభాష చెందిన ఇందిరమ్మ ఇల్లును గద్వాల ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.గద్వాల నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం చేశారు. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొనిగృహ ప్రవేశాలు చేసుకోవాలని,ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైనది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్,జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్,జీవన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

- టీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి



ముల్దకల్, నవంబర్ 13(జనంసాక్షి):
మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టీజీవీబీ)ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి ఉపాధి హామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి జనధన్ యోజన, జీవన్ జ్యోతి బీమా, సురక్ష బీమా పథకాల ప్రయోజనాలను వివరించారు.
సైబర్ భద్రత,డిజిటల్ బ్యాంకింగ్ సేవల వినియోగం, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీ, ఏటీఎం పిన్ వివరాలను ఇతరులకు వెల్లడించవద్దని హెచ్చరించారు. బ్యాంకు నుండి రుణాలు తీసుకున్న సమయంలో తిరిగి మొత్తాన్ని సకాలంలో చెల్లించినట్లయితే అతి తక్కువ వడ్డీ వర్తిస్తుందని, చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తే అధికవడ్డీ పడుతుందని ఆయన అన్నారు. కాబట్టి బ్యాంకు సేవలను సరైన విధంగా వినియోగించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ లక్ష్మణ్ రాజు, పరశురాముడు, ఉప సర్పంచ్ డబ్బరంగన్న,మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన ఊరుకొండ విద్యార్థులు

- అభినందించిన బిజెపి నేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



ఉర్కొండ, నవంబర్ 13 (జనంసాక్షి);
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కరాటే అసోసియేషన్ జిల్లా చైర్మన్ బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. నవంబర్14, 15 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడలో జరగనున్న పోటీలకు నాగర్కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలంలోని ఉరుకొండ పేట గ్రామపంచాయతీలోని ఠాగూర్ తండా కు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థులు కటాస్ ,వైరింగ్ విభాగాలలో తలపడనున్నారు. జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన క్రీడాకారులను కరాటే అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ సందీప్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ కిరణ్ నాయక్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ద్వారానే ప్రజలకు మంచినీళ్లు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరికిషన్ నాయక్



వెల్దండ, నవంబర్ 13 (జనంసాక్షి): మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి రాచూర్ తండాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సంపూర్ణంగా అందుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరికిషన్ నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వింటేజ్ కాఫీ కంపెనీ కి ప్రభుత్వ నిబం ధనల ప్రకారమే నీళ్లు అందుతున్నాయని తెలిపారు. రాచూరు తండా తిమ్మినోపల్లి గ్రామాలకు మంచిరు అందుతలేదని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. మిషన్ భగీరథ ఉద్యోగస్తులు గ్రామానికి అందే మంచినీరు సరఫరాకు సంబంధించిన ఫోటోల ను పంపిస్తున్నారని తెలిపారు. వింటేజ్ కాఫీ కంపెనీ ద్వారా ఎంతో మంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. అలాంటి కంపెనీకి చెడ్డ పేరు తీసుకురావాలని కొం దరు ప్రయత్నం చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆత్మకూరులో నేడు
చేయూత పింఛన్ల పత్రాల పంపిణీ - మంత్రి వాకిటి శ్రీహరి రాక



ఆత్మకూర్, నవంబర్ 13 (జనంసాక్షి): మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేయూత పింఛన్ల పథకంలో భాగంగా నూతనంగా మంజూరైన 550 మంది లబ్ధిదారులకు పింఛను మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నేడు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.నాగేశ్వర్, పట్టణ అధ్యక్షులు సి.శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన ఈ పింఛన్లలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులు, ఫైలేరియా బాధితులు ఉన్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం శనివారం ఉదయం 11 గంటలకు ఆత్మకూర్ లోని సాయి తిరుమల ఫంక్షన్‌హాల్‌లో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్, ఎన్ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని గ్రామాల సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, శ్రేయోభిలాషులు, ముఖ్య కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

అవినీతి, అక్రమ రిజిస్ట్రేషన్లపై ప్రశ్నిస్తే అడ్డంకులా?

- **'చలో మిడ్జిల్' కార్యక్రమానికి పోలీసుల అనుమతి నిరాకరణపై ఆవేదన**



మిడ్జిల్, నవంబర్ 13 (జనంసాక్షి): అధికారుల అవినీతి, అక్రమ రిజిస్ట్రేషన్లు, వ్యక్తులు బతికుండగానే మరణించినట్లు తప్పుడు రికార్డులు సృష్టించడం, లీగల్ సమస్యలు తదితర ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు తలపెట్టిన 'చలో మిడ్జిల్' కార్యక్రమానికి డీఎస్పీ అనుమతి ఇవ్వడం లేదని పెరుమాళ్ల జంగయ్య, బర్రె వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. అయితే కార్యక్రమానికి అనుమతి నిరాకరించడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అవినీతి, అక్రమాలపై గళమెత్తడం తప్పా? తాము ఈ దేశ పౌరులం కాదా? అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు.
ఈ విషయాన్ని పత్రికా మిత్రులు తమ కథనాల ద్వారా ప్రజల దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పెరుమాళ్ల జంగయ్య, బర్రె వెంకటయ్య కోరారు.

సంక్షేమ బోర్డును కాపాడుకునేందుకు పోరాడాలి: మోష



వనపర్తి బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కాపాడుకునేందుకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోష పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, లేబర్ ఆఫీసర్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోష మాట్లాడుతూ.. సహజ, ప్రమాద మరణాల బీమా చెల్లింపులను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించకుండా కార్మిక శాఖ నేరుగా బాధితులకు అందించాలని కోరారు. హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, ఆధార్, పేర్ల సవరణ, రెన్యూవల్ అధికారాలను ఏఎల్‌వోలకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఏసీఎల్, డీసీఎల్ పోస్టులను భర్తీ చేయాలని, కార్మికులకు షెల్టర్లు, హెల్త్ కార్డులు, 50 ఏళ్లు దాటిన వారికి పింఛన్లు ఇవ్వాలని కోరారు. బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. ధర్నాలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అసంపూర్తి ఇళ్ల నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ అండ

- **గుండూరు గ్రామంలో ఐదు పేద కుటుంబాలకు సిమెంట్ అందజేత**



కల్వకుర్తి, నవంబర్ 13 (జనంసాక్షి): కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామంలో వివిధ కారణాలతో అసంపూర్తిగా నిలిచిపోయిన ఐదు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సిమెంట్ అందజేశారు.రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ ఉపాధ్యక్షుడు,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామానికి చెందిన గుండ్లపల్లి తిరుపతయ్య, తుమ్మల పరమేష్, పోతుగంటి వీరయ్య, ఎండీ అస్వర్ పాషా, యాదగిరి కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం సిమెంట్ పంపిణీ చేశారు.నిరుపేద కుటుంబాలు సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సహకారంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, పార్టీ నాయకులు కృష్ణయ్య, నాగేంద్రం, లక్ష్మయ్య, రాజేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి
మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆర్థిక సహాయం



నంగునూర్(జనంసాక్షి): అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన నిరుపేద కుటుంబానికి మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు అండగా నిలిచారు. మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన నర్మెట్ట లక్ష్మయ్య ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. గత కొన్నిరోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హరీష్ రావు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వ్యక్తిగత సహాయకుని ద్వారా రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఈ నగదును గ్రామ సర్పంచ్ పద్మవీరయ్య చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ (తెరాస) సీనియర్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు మోడీ సర్కార్ 62,370 కోట్ల ఎరువుల రాయితీ చారిత్రాత్మకం

- **కిసాన్ మోర్చా నారాయణపేట జిల్లా అధ్యక్షులు వెంకట రాములు ముదిరాజ్**



మక్తల్, నవంబర్ 13 (జనంసాక్షి): దేశ రైతుల సంక్షేమమే పరమావధిగా కేంద్ర మంత్రివర్గం 2026-27 రవి సీజన్‌కు ఎరువుల సబ్సిడీని రూ.62,370 కోట్లకు పెంచడం చారిత్రాత్మకమని బీజేపీ కిసాన్ మోర్చా నారాయణపేట జిల్లా అధ్యక్షులు వెంకట రాములు ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా ముడిసరుకుల ధరలు పెరిగినా, కేంద్రం రాయితీ పెంచడంతో 50 కిలోల డీఏపీ రూ.1,350 కే, 45 కిలోల యూరియా రూ.242 కే అందుబాటులో ఉంటాయని, ఇది యాసంగి రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. సబ్సిడీ ఎరువులు బ్లాక్ మార్కెట్ కాకుండా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శక చర్యలు తీసుకోవాలి. నకిలీ ఎరువుల రాకను అరికట్టేలా అధికారులపై కఠిన నిఘా పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు చేయకపోవడంతో కరువు పరిస్థితులు వచ్చాయి. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలి. తెలంగాణలోనూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను తక్షణమే అమలు చేయాలి. కరువు నివ్వాల పేరుతో సన్నబియ్యం ధరలను పెంచి ప్రజలపై భారం మోపుతున్నారని, రైస్ మిల్లర్లతో కుమ్మక్కై ధరలు పెంచారని ఆరోపించారు.

దాతృత్వ స్ఫూర్తిని చాటిన గీతం బీ-స్కూల్ విద్యార్థులు

- **వివేకానంద సేవా సంఘం చిన్నారులతో ఆనందంగా బాలల దినోత్సవ వేడుకలు**



పటాన్‌చెరు, నవంబర్ 13 (జనంసాక్షి): గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ ఎంబీఏ విద్యార్థులు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని దాతృత్వ స్ఫూర్తిని చాటారు. ప్రతి ఏడాది నిర్వహించే 'జాయ్ ఆఫ్ గివింగ్' కార్యక్రమంలో భాగంగా మియాపూర్‌లోని వివేకానంద సేవా సంఘానికి చెందిన 41 మంది చిన్నారులను శుక్రవారం గీతం ప్రాంగణానికి ఆహ్వానించి రోజంతా ఆనందంగా గడిపారు.



ఈ సందర్భంగా చిన్నారుల కోసం ఆకర్షణీయమైన ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, ఐక్యతాభావం పెంపొందించేలా కార్యక్రమాలను రూపొందించారు. తాము ఒంటరివాళ్లం కాదని, తమకు అండగా నిలిచే వారు ఎందరో ఉన్నారనే భరోసా కల్పించారు.



కార్యక్రమ ప్రారంభోత్సవంలో గీతం బీ-స్కూల్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ పాల్గొని విద్యార్థుల సేవాభావాన్ని అభినందించారు. నాయకత్వ లక్షణాల్లో కరుణ, దయ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా సేవా సంఘం చిన్నారులకు స్వెట్టర్లు, టీ-షర్టులు, స్టేషనరీ పంపిణీ చేశారు. వారి విద్యావసరాలకు తోడ్పాటుగా విద్యార్థులు, అధ్యాపకులు తమవంతు సహకారం అందించారు. కార్యక్రమాన్ని అధ్యాపకులు డాక్టర్ నాగప్రియ, డాక్టర్ శ్రీకాంత్, విద్యార్థి నిర్వాహకులు శ్లోక, సుచిత సమన్వయం చేశారు. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు నింపిన ఈ వేడుక దాతృత్వానికి చక్కని ఉదాహరణగా నిలిచింది.

క్రిష్ణాపూర్ పాఠశాలలో ఘనంగా ప్రపంచ దయా దినోత్సవం, బాలల దినోత్సవం

ఝరాసంగం, నవంబర్ 13(జనంసాక్షి): మండలంలోని క్రిష్ణాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ సౌజన్యంతో ప్రపంచ దయా దినోత్సవం, బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ షెరిన్ మడోనా వైట్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దయాగుణంతో మెలగాలని, చిన్నతనం నుంచే ఇతరుల పట్ల ప్రేమ, దయ, సహాయ గుణాలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.





గ్రామ సర్పంచ్ వినోద-రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చిన వుడ్ రాక్ యాజమాన్యాన్ని అభినందించారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్టార్ లిన్, మాజీ ఎంపీటీసీ బస్వరాజ్ పటేల్, ఉపసర్పంచ్ వసంత్, ఉపాధ్యాయులు సురేష్, నాగమణి, వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ సిబ్బంది నవిత, దుర్గాప్రసాద్, పవన్, యమునా, గ్రామ పెద్దలు రవీందర్ రెడ్డి, చాంద్ పాషా, సుధాకర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి పరిరక్షణకు రెవెన్యూ అధికారుల చర్యలు

- తొలగించిన సూచిక బోర్డును మళ్లీ ఏర్పాటు



బాలానగర్, నవంబర్ 13 (జనంసాక్షి):
బాలానగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. గతంలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డును గుర్తుతెలియని వ్యక్తులు తొలగించడంతో శుక్రవారం తిరిగి అదే స్థలంలో ఏర్పాటు చేశారు.
సర్వే నంబర్ 209లో మొత్తం ఎకరా 6 గుంటల ప్రభుత్వ భూమి ఉండగా, ఆరు గుంటలను దర్గాకు, మిగిలిన ఎకరాన్ని సుమారు 30 ఏళ్ల క్రితం బలిజ కులస్తుల సమాధుల కోసం కేటాయించినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే కొందరు ఈ భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయించారనే ఆరోపణలున్నాయి. అంత్యక్రియల సమయంలో సమాధి విషయంలో వివాదం తలెత్తడంతో బలిజ కులస్తులు అధికారులను ఆశ్రయించారు.
ఫిర్యాదుల మేరకు అధికారులు సర్వే చేసి ప్రభుత్వ భూమిగా గుర్తించి గతంలో బోర్డు ఏర్పాటు చేశారు. అది తొలగించడంతో ఆర్ఐ ఇనాయత్ అలీ, జీపీఓ రాఘవేందర్ రావు తిరిగి బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించినా, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

నేటి నర్సాపూర్

ధర్నాను విజయవంతం చేద్దాం

- వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ధ్వంసంపై విశ్వకర్మల ఆగ్రహం
- విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలి
- అఖిల భారత విశ్వకర్మ మహాసభ మెదక్ జిల్లా కమిటీ డిమాండ్



రేగోడ్,(మెదక్) నవంబర్ 13 (జనంసాక్షి): మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణం చింతకుంట గేట్ వద్ద సుమారు 30 సంవత్సరాల క్రితం ప్రతిష్ఠించిన శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ అఖిల భారత విశ్వకర్మ మహాసభ



రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథం ఆదేశానుసారం మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ధ్వంసం పట్ల స్థానిక విశ్వకర్మ సంఘం నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విగ్రహం ధ్వంసం చేసిన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్ చారి ప్రధాన కార్యదర్శి నాగభూషణం చారి డిమాండ్ చేశారు. ధ్వంసమైన విగ్రహాన్ని తిరిగి పునఃప్రతిష్ఠించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం 14-11-2026న చలో నర్సాపూర్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వకర్మ జాతీయులు, హిందూ బంధువులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు కోరారు. సుమారు 10 వేల మందితో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు నిర్వాకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు అఖిల భారత విశ్వకర్మ మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్ చారి ప్రధాన కార్యదర్శి నాగభూషణం చారి, తెలిపారు. విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలిచి చలో నర్సాపూర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక విశ్వకర్మ సంఘం నాయకులు, హిందూ సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు.

నవంబర్ 19 నుంచి ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా!

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్





వనపర్తి, నవంబర్ 13 (జనంసాక్షి): రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 19 నుంచి జిల్లావ్యాప్తంగా పథకాన్ని అమలు చేయనున్న నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ..
కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాన్ని ప్రారంభిస్తారని వెల్లడించారు. నవంబర్ 14 నుంచి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, 18న ప్రతి గ్రామంలో టాంటాం ద్వారా ప్రచారం చేపట్టాలని సూచించారు. 19న గ్రామాలు, పట్టణ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి కుటుంబాల వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్ మాట్లాడుతూ.. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల కుటుంబ సభ్యుల వివరాలను కచ్చితంగా సేకరించాలని సూచించారు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులోని పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. దరఖాస్తులను డిజిటలైజేషన్ చేయడంతో పాటు అసలు ప్రతులను జిల్లా స్థాయిలో భద్రపరచాలని ఆదేశించారు.
రాబోయే 15 నుంచి 20 రోజుల పాటు ప్రత్యేక దృష్టి సారించి అర్హ కుటుంబాల వివరాల సేకరణ పూర్తి చేయాలని తెలిపారు. ఆధార్ నంబర్లు, నామినీ వివరాల నమోదులో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పథకాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో యాదయ్య, సీపీఓ హరికృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ తండ్రికి ఎమ్మెల్యే, మాజీ మంత్రి నివాళులు



బాలానగర్, నవంబర్ 12 (జనంసాక్షి):
బాలానగర్ గ్రామ సర్పంచ్ గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హాజరై నివాళులర్పించారు. కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి వెంట అభిమన్యు రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వేధింపులు భరించలేక

యువతి ఆత్మహత్య... నిందితుడిపై కేసు నమోదు



మక్తల్, నవంబర్ 13 (జనంసాక్షి): మక్తల్ మండల పరిధిలోని జాలపూర్ గ్రామంలో ప్రేమోన్మాది వేధింపులు భరించలేక ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఎస్సై పి. రాజు తెలిపిన కథనం ప్రకారం.. మక్తల్ మండలం, జాలపూర్ గ్రామానికి చెందిన హరిజన్ వెంకటమ్మ కుమార్తె అనిత (23) డిగ్రీ పూర్తి చేసి ప్రస్తుతం ఉద్యోగ ప్రయత్నాలలో ఉంది. మహబూబ్ నగర్ జిల్లా, చిన్నచింతకుంట మండలం, అమ్మాపూర్ గ్రామానికి చెందిన అనిల్ అనే వ్యక్తి గత కొద్ది కాలంగా ఆమె వెంటే తిరుగుతూ ప్రేమ పేరుతో తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నాడు. అనిత ఎంత వారించినా, అతనికి దూరంగా ఉంటున్నప్పటికీ అనిల్ తన తీరు మార్చుకోలేదు. ఆమె చదువుకుంటున్న విషయాన్ని, ఇతర విషయాలను తప్పుగా అన్వయించుకుంటూ నిత్యం బూతులు తిడుతూ తీవ్రంగా అవమానించేవాడు. అంతేకాకుండా, నన్ను పెళ్లి చేసుకోకపోతే మీ అందరి ఫోటోలు సోషల్ మీడియాలో బయట పెడతా అంటూ తీవ్రమైన బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్‌ను భరించలేక తీవ్ర మనస్తాపానికి గురైన అనిత ఈ నెల 12 వ తేదీన ఉదయం 9 గంటల సమయంలో జాలపూర్ గ్రామ శివారులోని పొలంలో ఉన్న రేకుల షెడ్డులో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలి తల్లి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మక్తల్ పోలీస్ స్టేషన్‌లో Cr. No. 465/2026, U/s 108 BNS (ఆత్మహత్యకు ప్రేరేపణ) కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి. రాజు తెలిపారు. అనిత మృతికి కారణమైన నిందితుడు అనిల్ పై చట్టపరమైన నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, దర్యాప్తును మరింత ముమ్మరం చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు.

కాలభైరవ స్వామి ప్రతిష్ట మహోత్సవానికి రసమయికి ఆహ్వానం



బెజ్జంకి, నవంబర్ 13 (జనంసాక్షి): వడ్లూరు గ్రామంలో ఈ నెల 24 నుంచి 26 వరకు నిర్వహించనున్న శ్రీ కాలభైరవ స్వామి ప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌కు ఆలయ కమిటీ నిర్వాహకులు, యాదవ సంఘం మండల అధ్యక్షుడు నలువాల స్వామి యాదవ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌నినో

ప్రభావంపై గ్రామ ప్రజలకు అవగాహన



మల్దకల్, నవంబర్ 13 (జనంసాక్షి): మండలం ఎద్దులగూడెం గ్రామంలో శుక్రవారం కళాకారులు ఎల్‌నినోపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ సూచనలు సలహాల మేరకు పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో ఎద్దులగూడెం గ్రామంలో గ్రామ ప్రజలకు గ్రామ రైతులకు గ్రామ యువతకు మహిళలకు గ్రామ సర్పంచ్ రాముడు, గ్రామ అధికారులకు అందరికి సమక్షంలో రైతుల ఆరుతడి పంటలు వేయాలని ఇంకుడు గుంతల నిర్మించుకోవాలని నీటిని వృధా చేయకూడదని జల సంరక్షణకు తోడ్పాటు చేయాలని విద్యుత్తు ఆదా చేయడం గురించి చెప్పారు.రైతులకు కూరగాయల పెంపకం సాగు చేయాలని చెప్పారు.ప్రతి నీటి బుట్ట మనకు చాలా అవసరమని సాంస్కృతిక సారధి ఉద్యోగ కళాకారులు హజరత్,రాహుల్ అవగాహన కల్పించారు.

తూప్రాన్ గీత

స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



తూప్రాన్ నవంబర్ 13(జనంసాక్షి): తూప్రాన్ గీతా స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సుమారు 200 మంది విద్యార్థులు పాఠశాల మైదానంలో "చాచాజీ "ఆకారంలో కూర్చుని చాచా నెహ్రూ పట్ల అభిమానాన్ని చాటుకున్నారు. నెహ్రూజీ కి బాలల పట్ల ఉన్న ప్రేమానురాగాలను ప్రిన్సిపాల్ అరుణ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రామాంజనేయులు, చైర్ పర్సన్ పి. ఉష డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్తా, భరత్, డాక్టర్ మౌనిక, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మిట్టదొడ్డి గ్రామంలో పంటల క్షేత్రస్థాయి పరిశీలన








గట్టు, నవంబర్ 13 (జనంసాక్షి): జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామంలో రైతు విజ్ఞాన కేంద్రం (టీఆర్‌వీకే) సమన్వయకర్త డా. పి. ఆర్చన ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి, కంది, మిరప, అలసంద పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

పర్యటనలో పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు కె. మమత, జి. మాధురి, గట్టు మండల వ్యవసాయ అధికారి హనుమంత్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రాహుల్ పాల్గొన్నారు. గ్రామ పరిధిలో సుమారు 170 ఎకరాల్లో పత్తి పంట పూర్తిగా ఎండిపోయినట్లు గుర్తించారు. మొదటి విడత ఏరులో ఎకరానికి కేవలం 80 కిలోల దిగుబడి మాత్రమే వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కంది పంటలో మారుకా పురుగు ఉధృతిని గుర్తించి తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మిరపలో పండాకు తెగులు లక్షణాలు కనిపించడంతో పైరాక్లోస్ట్రోబిన్, మెటిరామ్ మందును లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.

అలసంద పంటలో పసుపు నరాల వైరస్ (వైఎంవీ) లక్షణాలతో పాటు రసం పీల్చే పురుగుల ఉధృతిని గుర్తించారు. వీటి నివారణకు ప్రొఫెనోఫాస్ మందును లీటరు నీటికి 2 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలని, వైరస్ సోకిన మొక్కలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో సుమారు 20 మంది రైతులు పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు రైతులతో పంట సమస్యలపై చర్చించి, సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ కృషి

- **సమగ్ర శిక్ష అభియాన్**
- **నాబార్డ్ ద్వారా మండలంలోని ఆయా పాఠశాలలకు నిధులు మంజూరు**



రేవల్లి, నవంబర్ 13 (జనంసాక్షి): వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ప్రత్యేక చొరవ తో రేవల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల సమస్యలు తీరనున్నాయి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి చొరవతో సమగ్ర శిక్ష అభియాన్ – నాబార్డ్ ద్వారా రేవల్లి మండలంలోని పాఠశాలలకు రూ. 3.37 కోట్ల నిధులు మంజూరయ్యాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాడాల పర్వతాలు తెలిపారు. ఇందులో కేజీబీవీ రేవల్లి, ఎంపీపీఎస్ బాయ్స్, గర్ల్స్, జడ్పీహెచ్‌ఎస్ తల్పునూర్ (రూ. 4.75 లక్షలు) పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పిల్లల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

- **ఈ నెల 16న సంగారెడ్డిలో 'పిల్లల ప్రజావాణి' కార్యక్రమం**
- **పిల్లలు తమ సమస్యలపై నేరుగా కలెక్టర్‌కు వినతులు అందించవచ్చు**
- **జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి**



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 13 (జనంసాక్షి): పిల్లల సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 16న సంగారెడ్డి కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా 'పిల్లల ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమం సాధారణ ప్రజావాణితో పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు.

జిల్లాలోని మారుమూల గ్రామాలు, పట్టణ ప్రాంతాలకు చెందిన పిల్లలు ఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను నేరుగా జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, పోలీసు, రవాణా, బాలల సంక్షేమానికి సంబంధించిన సమస్యలపై వినతిపత్రాలు అందజేయవచ్చని తెలిపారు.

పిల్లల ప్రజావాణికి వచ్చే చిన్నారుల కోసం ప్రత్యేకంగా ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పిల్లలు అందించే ప్రతి వినతిపత్రాన్ని నమోదు చేసి, సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి రత్నం, బాలల సహాయవాణి సమన్వయకర్త యాదగిరి పాల్గొన్నారు.

ఆత్మకూరులో నేడు శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి అలంకరణ ఉత్సవం - ఆభరణాల ఊరేగింపుకు సర్వం సిద్ధం



ఆత్మకూర్. నవంబర్ 13 (జనంసాక్షి): శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో నేడు అలంకరణ ఉత్సవం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా స్వామివారి ఆభరణాల ఊరేగింపు ఘనంగా జరగనుంది. శనివారం ఆత్మకూర్ ఎస్‌బీఐ బ్యాంకు నుండి పరమేశ్వర స్వామి దేవాలయం వరకు స్వామివారి ఆభరణాలను మేళతాళాలతో ఊరేగించనున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మాపూర్‌లో వెలసిన శ్రీ శ్రీ కురుమూర్తి స్వామివారి దేవాల యానికి ఆభరణాలను తరలించనున్నారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఉత్సవాలను తిలకించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు వనపర్తి జిల్లాలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే ఉత్సవాల్లో ఒకటి. ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు.

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కాపాడాలి - ఏఐటీయూసీ

గద్వాల, నవంబర్ 13(జనంసాక్షి): భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయకూడదని, నిధుల మళ్లింపును తక్షణమే నిలిపివేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం గద్వాలలోని సహాయ కార్మిక అధికారి వేణు గోపాల్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ఉద్దేశించిన బోర్డు నిధులను దారి మళ్లించడం సరికాదన్నారు. కార్మికులకు సంబంధించిన పెండింగ్ క్లెయిమ్‌లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అలాగే, సంక్షేమ బోర్డును 'ఇందిరమ్మ బీమా' పథకంలో విలీనం చేసే ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగన్న తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే దేశ భవిష్యత్తు - బాలల భద్రతే మన బాధ్యత....

సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్



నారాయణపేట నవంబర్ 13(జనంసాక్షి): నేటి బాలలే రేపటి పౌరులు అని వారి భద్రతే మన బాధ్యత అని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు.బాలల దినోత్స వం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, నారాయణపేటఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని కృష్ణవేణి హై స్కూల్ లో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమా నికి జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కార్యదర్శి, సీని యర్ సివిల్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. బాలల దినోత్సవం ఉద్దేశ్యా న్ని వివరిస్తూ, దేశ ప్రథమ ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవం జరుపుకుంటారని తెలిపా రు. పిల్లల హక్కులు, వారి భద్రత, విద్య మరియు సంక్షేమం గురించి సమా జంలో అవగాహన కల్పించ డమే ఈ దినోత్సవంయొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపా రు. ఈ సంవత్సరం నవంబ ర్ 14వ తేదీ రెండవ శనివా రం సెలవు దినం కావడం తో, నవంబర్ 13వ తేదీనే బాలల దినోత్సవ కార్య క్రమం నిర్వహించబడిందని తెలిపారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతి బిడ్డకు చదువుకునే హక్కు ఉందని తెలిపారు. పిల్లల భద్రత కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన పోక్సో చట్టం గురించి వివరిం చారు. ఎవరైనా చెడుగా తాకినా, భయపెట్టినా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పోలీసులకు చెప్పాలని సూచించారు. గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు తెలుపుతూ కంప్యూటర్ పరిజ్ఞానం – నేటి తరం అవసరం: నేటి వేగవంతమైన తరంలో కంప్యూటర్ పరిజ్ఞానం లేకుండా ముందుకు వెళ్లడం సాధ్యం కాదు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, వ్యవసాయం – ఏ రంగంలో చూసినా కంప్యూటర్ తప్పనిసరి అయిపో యిందన్నారు. పిల్లలు చిన్న వయసు నుండే కంప్యూ టర్ నేర్చుకుంటే, వారికి ప్రపంచ జ్ఞానం అందుబాటు లోకి వస్తుందన్నారు. ఇంటర్నెట్ ను మంచి కోసం, చదువు కోసం వాడుకోవాలి తప్ప, చెడు వీడియోలు, గేమ్స్ కోసం వాడకూడదని, కంప్యూటర్ నేర్చుకున్న పిల్లలే రేపటి భవిష్యత్తును నిర్మించ గలరని అవగాహన కల్పిం చారు.చైల్డ్ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ నర్సిములు మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ నేరం అని, 14 సంవత్సరాల లోపు పిల్లల తో పని చేయించడం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయవద్దని, పిల్లలకు ఏదైనా సమస్య వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098 కు కాల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్,సీనియర్ న్యాయవాది నందు నామాజీ పాఠశాల, చైల్డ్ డిపార్ట్మెంట్ కోఆర్డినే టర్ నర్సిములు, పోలీస్ అధికారి కృష్ణయ్య గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఇమ్రాన్ పాష మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.